మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 139/ 12 మంగళవారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

# వరుస సమీక్షలతో సీఎం రేవంత్ బిజీ



2 లో

- ఉద్యోగ ఖాళీలు...భర్తీలపై ఆరా
- పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీకి ఆదేశాలు
- రైతుబంధు చెల్లింపులపై అధికారులతో సమక్ష


హైదరాబాద్,డిసెంబర్11(మరో ఉదయం):



## యువలాయర్లకు చేయూత

వైఎస్సార్ లా నేస్తం నిధుల విడుదల

బటన్ నొక్కి విడుదల చేసిన సీఎం జగన్




2 లో

## స్టాక్ మార్కెట్లో సంచలనం

### 70వేల మైలురాయిని దాటిన సూచీలు

ముంబై,డిసెంబర్11

(మరో ఉదయం):

క్యాలెండర్ ఏడాది 2023లో దేశీయ స్టాక్ మార్కెట్లు కీలక మైలురాళ్లను నమోదు చేస్తున్నాయి. తాజాగా మరో రికార్డును నెలకొల్పాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్ చరిత్రలో తొలిసారి బీఎస్ఈ సెన్సెక్స్ సూచీ 70,000 మైలురాయిని తాకింది. సోమవారం ఇంట్రాడేలో 232 పాయింట్లు వృద్ధి చెందిన సమయంలో గరిష్ఠంగా 70,057.83 పాయింట్ల రికార్డును నెలకొల్పింది. మొత్తంగా శుక్రవారం 102 పాయింట్లు లాభపడి 69,928.53 పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ 65 వేల స్థాయి నుంచి 70 వేల మార్క్‌కు చేరుకోవడానికి 6 నెలల కంటే తక్కువ లేదా దాదాపు 107 సెషన్ల సమయం పట్టింది.

## మరో మైలురాయి

### 3 వేల కిలోమీటర్ల పూర్తితో పైలాన్ ఆవిష్కరణ

### పాదయాత్రలో లోకేశ్‌తో కలసి నడిచిన బ్రాహ్మణి,దేవాన్ష్

కాకినాడ,డిసెంబర్11(మరో ఉదయం):




టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చారిత్రాత్మక మైలు రాయిని అధిగమించింది. సోమవారం యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా పేదల ఆకలి తీర్చే అన్నాక్యాంటీన్లను కొనసాగిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని లోకేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సతీమణి నారా బ్రాహ్మణి, కొడుకు దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేటగుంట జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. తుని నియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది. లోకేష్‌తో కలిసి కుటుంబసభ్యులు నారా బ్రహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ పాదయాత్ర చేస్తున్నారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొడుతున్నారు. వేలాది కార్యకర్తలు, అభిమానుల రాకతో జాతీయ రహదారి కోలాహలంగా మారింది. లోకేష్‌కు సంఘీభావం తెలుపుతూ టీడీపీ ముఖ్య నేతలు పాదయాత్రలో పాల్గొన్నారు.

## నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం

### -ఆర్థిక స్థితిగతులపై త్వరలోనే శ్వేత పత్రం విడుదల

### -ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం,డిసెంబర్11(మరో ఉదయం):

తెలంగాణ ఆర్థిక స్థితిగతులపై త్వరలోనే తాము శ్వేత పత్రం విడుదల చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఒక ఫ్యూడల్ వ్యవస్థ ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. మొత్తానికి నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని.. ఇప్పుడు తాము వారి పాలనపై, రాష్ట్ర స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేస్తామని అనడంతో బీఆర్ఎస్ నేతలు వణికిపోతున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో నడిచిందని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పలు శాఖల్లో అక్రమాలు, ఫైల్స్ మాయం అవుతున్న ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇదే సమయంలో తాము శ్వేత పత్రం విడుదల చేస్తామని చెప్పడంతో వారిలో ఆందోళన నెలకొంది. మధిర నియోజకవర్గ ప్రజల అండతోనే నేను ఈ ఉన్నతమైన పదవిని చేపట్టాను. ఒక చారిత్రక విజయం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క ఆ హోదాలో తొలిసారిగా తన సొంత నియోజకవర్గం మధిరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి.. భద్రాచల రాములవారిని దర్శించుకున్నారు. దీనిపై ఓ పోస్టు చేస్తూ.. రాములవారి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా శ్రీరాముడిని సందర్శించడం ఎంతో గొప్ప అనుభూతి ఇచ్చిందని భట్టి విక్రమార్క చెప్పారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని భట్టి దర్శించుకునే సమయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కూడా ఉన్నారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు దేవస్థానం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాముడి కంటే గొప్పగా ప్రజాపాలన అందించే దేవుడు లేడని అన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించే వారికి రాముడే ఆదర్శం అని.. ప్రజలు కోరుకున్నది అందించే ఏకైక రాజు శ్రీరామచంద్రమూర్తి అని తెలిపారు. కాబట్టి రాముడిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాపాలన అందిస్తామని అన్నారు. మతసామరస్యానికి కూడా పేరుగాంచిన దేవాలయం భద్రాద్రి రామాలయం అని కొనియాడారు. ఆనాటి ముస్లిం రాజు అయిన తానీషా, హిందూ దేవుడైనటువంటి శ్రీరామచంద్రమూర్తికి ముత్యాల తలంబ్రాలు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి లౌకికవాదానికి ప్రతీకగా నిలిచిన రామాలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో సంపద పెంచుతామని, ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందిస్తామని చెప్పారు.



3 లో

# యధావిధిగా రైతుబంధు

- తోణమే నిధుల విడుదలకు సీఎం ఆదేశాలు
- పాతపద్దతిలోనే నిధుల చెల్లింపునకు చర్యలు
- సీఎం రేవంత్ ఆదేశాలతో కదిలిన అధికారులు

## గ్రామాలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

### -సమర్థంగా కార్యక్రమాలను అమలు చేయాలి-అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్11

(మరో ఉదయం):

తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త అందించింది. రైతులకు పెట్టుబడి సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే ట్రెజరీలో ఉన్న నిధులను విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా రైతులకు ఈ చెల్లింపులు చేయాలని అధికారులను కోరారు. అయితే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు భరోసా పథకానికి ఇంకా విధి విధానాలు ఖరారు కాకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి గతంలో ఉన్న రైతుబంధు పథకం లబ్దిదారులకు పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు. సమీక్ష సందర్భంగా రైతుబంధు చెల్లింపులపై వివరాలను ఆరా తీసారు. కాగా తెలంగాణ ఎన్నికలకు ముందే రైతుబంధు సాయం రైతులకు అందాల్సి ఉంది. కానీ అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైతుబంధు పథకం అమలును ఈసీ నిలిపివేసింది.



మొదటిపేజీ తరువాయి

# యువలాయర్లకు చేయూత

## వైఎస్సార్ లా నేస్తం నిధుల విడుదల

## బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

అమరావతి,డిసెంబర్11(మరో ఉదయం):యువ న్యాయవాదులకు తొలి 3 సంవత్సరాలు అండగా ఉంటూ, ఊతమిస్తూ... 2023-24 సంవత్సరానికి రెండో విడత వైఎస్సార్ లా నేస్తం నిధులను సిఎం జగన్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 స్టైఫండ్ చొప్పున జులై-డిసెంబరు 6నెలలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.30,000 ఇస్తూ... మొత్తం రూ.7,98,95,000ను క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈ రోజు దేవుడి దయతో మరోమంచి కార్యక్రమానికి ఇవాళ ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నాం. వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ లా నేస్తం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. లా పూర్తి చేసుకుని తమ వృత్తిలో తాము నిలబడే సమయంలో వారికి ప్రోత్సహకంగా ఉండేందుకు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తర్వాత వాళ్లందరికీ...నెలకు రూ.5వేలు స్టైఫండ్ చొప్పున, సంవత్సరానికి రూ.60 వేలు, మూడేళ్లకు రూ.1.80 లక్షలు ఇస్తూ.. వాళ్ల కాళ్లమీద వాళ్లు తోడుగా నిలబడేందుకు వారికి తోడుగా ఉండే మంచి కార్యక్రమం జరుగుతుంది. మనం చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఈ ఏడాదికి సంబంధించి రెండో విడతలో 2,807 మంది అడ్వొకేట్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు ఇవాళ మంచి చేస్తూ... దాదాపు 8 కోట్లు బటన్ నొక్కి ఒక్కొక్కరికి 30 వేల చొప్పన వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం.ఈ నాలుగేళ్లలో మొత్తంగా వైఎస్సార్ లా నేస్తం ద్వారా 6,069 మంది జూనియర్ అడ్వొకేట్లకు మంచి చేస్తూ... మనందరి ప్రభుత్వం ఖర్చు చేసిన అమౌంట్ రూ.49.51 కోట్లు.ఇది మంచి కార్యక్రమం. కారణం ఇటువంటి అడ్వొకేట్లకు వాళ్ల వృత్తిలో ఇనీషియల్ స్టేజ్‌లో నిలదొక్కుకొనేందుకు ప్రభుత్వం మంచి చేస్తూ అడుగులు ముందుకేస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా వాళ్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కు కుంటారు. ఆ తర్వాత ఇదే మంచిని జ్ఞాపకం ఉంచుకొని పేదవాళ్ల పట్ల వీళు కూడా అదే ఔదార్యం చూపించే మంచి సంస్కృతికి మనం చేసే ఈ కార్యక్రమం మంచి ముందడుగు అవుతుందని అన్నారు. అడ్వొకేట్లందరూ బాగుండాలని, వారి కోసం మనసారా ఆలోచనలు చేసి మంచి జరగాలని తపిస్తూ వాళ్ల కోసం వైయస్సార్ లా నేస్తమే కాకుండా రూ.100 కోట్లతో అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును స్థాపించాం.అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో, లా సెక్రటరీ,్గ ÷నాన్స్ సెక్రటరీ ఇద్దరినీ సభ్యులుగా ఆ ట్రస్టులో ఉంచుతూ రూ.100 కోట్లు కేటాయింపు చేశాం. ఆ కేటాయింపు వల్ల కోవిడ్ సమయంలో వీళ్లందరికీ చాలా మంచి జరిగింది. కోవిడ్ సమయంలో అడ్వొకేట్‌లను ఆదుకునేందుకు ప్రభుత్వం తరపును వేగంగా అడుగులు పడ్డాయి. వీళ్లలో 643 మందికి కోవిడ్ సమయంలో వీళ్ల కుటుంబాలకు రూ.52 లక్షలు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఆ టైంలో ఇబ్బందుల్లో ఉన్న అడ్వొకేట్స్‌ను ఆదుకుంటూ మరో 7,733 మందికి రూ.11.56 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. మరో 14,848 మంది అడ్వొకేట్లకు మెడి÷-లకెయిమ్ పాలసీ కింద మరో రూ.11.41 కోట్లు చెల్లించాం. అదే టైంలో దాదాపు రూ.25 కోట్లు ఈ ఫండ్ నుంచి అడ్వొకేట్ కమ్యూనిటీకి ఇచ్చి.. వారికి తోడుగా నిలబడగలిగాం. ఇవన్నీ మనసు పెట్టి, వీరికి మంచి జరగాలని ఆలోచన చేసి ఇవ్వగలిగాం. నా పాదయాత్రలో నా దగ్గరకొచ్చి వీళ్లంతా వినపతిపత్రం ఇచ్చినప్పుడు మాట ఇచ్చాను. ఆ మేరకు వాళ్లందరికీ తోడుగా ఉంటూ ఈ నాలుగు సంవత్సరాలుగా అడుగులు వేశాం అని సంతోషంగా చెబుతున్నాను.ఒక స్నేహితుడిగా, ఒక అన్నగా ప్రతి అడ్వొకేట్‌కు నా తరపున ఒకే ఒక రిక్వెస్ట్. కచ్చితంగా గుర్తుపెట్టుకొండి. ప్రభుత్వం ఏ రకంగా మీకు తోడుగా నిలబడుతోందో, జరిగిస్తున్న ఈ మంచిని.. పేద వాడి పక్షాన మీరు కూడా అంతే ఔదార్యం చూపిస్తూ, అంతే మంచి చేసే విషయంలో మానవతాదృక్పథం చూపించాల్సిందిగా ప్రతి అడ్వొకేట్ సోదరుడిని, చెల్లెమ్మను ప్రభుత్వం తరపున మీ అన్నగా, మీ అందరికీ మంచి స్నేహితుడిగా అభ్యర్థిస్తున్నానని అన్నారు.. దేవుడి దయతో మీ అందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ, ఇంకా మంచి చేసే అవకాశాలు, పరిస్థితులు రావాలని మనసారా ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను అని సీఎం చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# వరుస సమీక్షలతో సిఎం రేవంత్ బిజీ

హైదరాబాద్,డిసెంబర్11(మరో ఉదయం):

వరుస సమీక్షలతో సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ప్రధానంగా ఆయన సోమవారం వ్యవసాయం,నిరుద్యోగ రంగాలపై దృష్టి సారించారు. ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ సమీక్షించారు. పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీ అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలు, నోటిఫికేషన్ల వివరాలతో రావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. తాజాగా ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టారు. తాము అధికారంలోకి రాగానే ఖాళీల భర్తీ చేపడతామని మేనిఫెస్టోలో ప్రకటించడమే కాకుండా, ఏయే రోజున ఏయే నోటిఫికేషన్లు విడుదల అవుతాయో వివరంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు ఎన్ని ఉన్నాయో తెలపాలని టిఎస్ పిఎస్ సి చైర్మన్ జనార్ధనరెడ్డిని సిఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఇప్పటివరకూ ఎన్ని ఖాళీలు భర్తీ అయ్యాయో కూడా తెలపాలన్నారు. ఉద్యోగాల భర్తీపై రెండు రోజుల్లో సమీక్ష నిర్వహిస్తామనీ, దీనికి పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆయన టీఎస్ పిఎస్ సి చైర్మన్ ను ఆదేశించారు. రైతు భరోసా పథకంపై కూడా సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. సచివాలయంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం అధికారులతో.. ఎక్సైజ్ శాఖ అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకంపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఖాతాల్లో ఏడాదికి ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి సీమీక్షించారు. అయితే, ప్రభుత్వ ఖజానాలో మాత్రం నిధులు లేనట్లు తెలుస్తోంది. డిసెంబర్ చివరి వారంలో యాసంగికి రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఎలాగైన నిధులు సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం

## కార్మికుల హక్కుల కోసం పోరాడే సీఐటీయూ ను గెలిపించండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు

ఇల్లందు మరో ఉదయం ప్రతినిధి :

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ను ఈసారి ఎన్నికల్లో గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు, ఆదివారం కోయగూడెం ఓసి లో అబ్బాస్ అధ్యక్షతన జరిగిన ఫిట్ మీటింగ్ లో మాట్లాడుతూ జెబిసిసిఐ నిర్ణయాలు సింగరేణి లో అమలు చేయుటకు కృషి చేశామని అన్నారు, మిగతా సంఘాలు వారి ప్రయోజనాలు తప్ప కార్మికుల ప్రయోజనాల కోసం పట్టించుకోవడం లేదన్నారు, అలాంటి సంఘాలకు ఓట్లు వేయవద్దని అన్నారు, సింగరేణి సంస్థ కి చెందిన భూములు,క్వారటర్లు కార్మికుల సొంతింటి కలను సాకారం చేయడానికి ఉపయోగించాలని కోరారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2200కోట్ల రూపాయలు సింగరేణి డబ్బులు వాడుకుందని ఆ డబ్బు తిరిగి సింగరేణి సంస్థ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు, గుర్తింపు సంఘాల పేరుతో పైరవీలు చేస్తూ డబ్బు దండుకుంటున్నారని విమర్శించారు, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించే విధంగా, ఆసుపత్రులలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు, కార్పోరేట్ ఆసుపత్రుల చేతిలో కార్మికులు బలి అవుతున్నారని అన్నారు, నూతన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలని, సింగరేణి సంస్థ కే ఇవ్వాలని డిమాండ్ చేశారు, బొగ్గు వెలికితీసే పనులు ప్రైవేటు కంపెనీలకు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఏ నబి, ఎండీ అబ్బాస్,కె.క్రిష్ణారెడ్డి, తాళ్లూరి క్రిష్ణ గుగులోత్ చందర్, ఈసం నర్సింహారావు,కుంజ రమేష్, పూనెం సురేష్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో మొదలైన ప్రజా పాలన





- మండలంలో విజయోత్సవ ర్యాలీ మండల ప్రజలకు రుణపడి ఉంటా
- ర్యాలీలో భారీగా పాల్గొన్న కార్యకర్తలు
- సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తా
- ఎమ్మెల్యే కోరం కనకయ్య

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో విముక్తి కలిగిందని ప్రజా పాలన ప్రారంభమైందని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు దరిచేలా కృషి చేస్తానని నన్ను ఓటేసి గెలిపించిన మండల ప్రజలకి రుణపడి ఉంటానని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.

ఇల్లందు మరో ఉదయం ప్రతినిధి: టేకులపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం విజయోత్సరాలి నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీలో కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగిందని నిరంకుశ పాలన నుండి ప్రజా పాలన వైపు తెలంగాణ రాష్ట్రం అడుగులు వేసిందని అన్నారు. మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపారని కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకి అభివృద్ధి పరచడానికి నా సాయశక్తులు కృషి చేస్తానని ప్రజలకు అభివాదం చేస్తూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి దరిచేరేలా కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైందని ముఖ్యమంత్రి ఏనముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండల ప్రజలు నాపై కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని మీసేవ కొరకే నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని ప్రజల వద్దకే పాలన ఉంటుందని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా చేసిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో భారీగా కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కోరం కనకయ్యకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవా నాయక్ నరసయ్య పుణ్యా సంజయ్ ఇది గణేష్ రాహుల్ సతీష్ గడ్డం మధు రెడ్డి బండ్ల రజిని మంగీలాల్ బోడ నిరోషా బోడ సరిత సరోజినీ మౌనిక రమాదేవి మోకాళ్ళ పోషకాలు కట్టుకొజ్జాల సురేష్ తాటి రవి చందర్ సింగ్ రాథోడ్ పవన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 15న మెథడిస్ట్ జిల్లా క్రిస్మస్ వేడుకలు..

## రెవరెండ్ పి విజయ రావు సామిల్ మొయినాబాద్ మెథోడిస్ట్ జిల్లా అధికారి..

డిసెంబరు 15వ తేదీన మొయినాబాద్ మెథడ్ జిల్లా ఆధ్వర్యంలో మొయినాబాద్ మెథడిస్ట్ గ్రౌండ్లో 15న జిల్లా క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ ఎంఏ డేనియల్ హాజరవుతున్నారని ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి 29 మెథడ్ ఈస్ట్ సంఘాలు పాస్టర్లు ఆయా గ్రామాల మెథడిస్ట్ చర్చ్ నెంబర్లు సంగతులు కుటుంబ సమేతంగా జిల్లా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు 15వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే జిల్లా క్రిస్మస్ వేడుకలను ప్రతి ఒక్కరూ పాలు పంపులు పొంది దిగ్విజయంగా ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి 29 గ్రామాల మెథడిస్ట్ సంఘాల మద్దతు ఉండాలని ముందస్తుగానే సంఘ సభ్యులు అందరూ చేరుకుంటే వచ్చేటువంటి అతిథులు బిషప్ డానియల్ గారిని క్రీస్తు ప్రేమ క్రిస్మస్ పాటల వేడుకలతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు ఈ 15వ తేదీ జరగబోయే జిల్లా క్రిస్మస్ వేడుకలు స్థలం మెథడిస్ట్ గ్రౌండ్ మొయినాబాద్ ఎం ఆర్ సి హెచ్ స్కూల్ ఎదురుగా ఉన్నటువంటి గ్రౌండ్లో ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిపారు ఈరోజు జిల్లా క్రిస్మస్ వేడుకలకు సన్నద్ధమవుతున్న స్థలాన్ని ఆయన సందర్శించారు....మెథడిస్ట్ చర్చి ప్రాంగణంలో నీరును తొలగించాలి. ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేసిన మొయినాబాద్ పిఎస్...డిసెంబర్ మాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని మొయినాబాద్ మెథొడిస్ట్ ప్రాంగణంలో ఉన్నటువంటి పరిశుద్ధ స్థలంలో మురికినీరు చేరి క్రిస్మస్ వేడుకలకు గాను క్రీస్తును గూర్చిన కార్యక్రమాలకు స్థలాన్ని ఉపయోగించుకోకుండా ఇబ్బందిగా మారిందని చిలుకూరు రెవెన్యూ లో గల మెథడిస్ట్ గ్రౌండ్లో మొయినాబాద్ గ్రామ అండర్ డ్రైనేజ్ వాటర్ లీక్ అయ్యి అండర్ డ్రైనేజ్ ముగింపు మెథడిస్ట్ గ్రౌండ్ వరకే ముగియవడంతో అక్కడ మురుగునీరు చేరి దుర్గంధం విరుజల్లుతుందని మొయినాబాద్ మెథడ్ జిల్లా అధికారి రేవ.విజయరావ్ మొయినాబాద్ మండల ఎంపీడీవో సంధ్యా గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈనెల 15వ తేదీన జిల్లా క్రిస్మస్ వేడుకలకు ఇబ్బంది కలగకుండా మరమ్మత్తులు చేయించాలని అదేవిధంగా మొయినాబాద్ గ్రామం నుంచి వచ్చినటువంటి డ్రైనేజ్ మురుగునీరును చర్చి ప్రాంగణం వరకు ముగియకుండా ఇంకా 100 డ్రైనేజీ ను



ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళ్లాలని లేదంటే పరిశుద్ధ స్థలంలో ప్రార్థించే స్థలంలో మురుగునీరు చేరుతుంటే చాలా ఇబ్బందిగా ఉందని వినతి పత్రాన్ని అందజేశారు ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో సంద మాట్లాడుతూ వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం చేరవేశారు వీలైనంతవరకు మరమ్మత్తులు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ మెథడ్ ఇస్ నాయకులు ఎర్రోళ్ల ప్రేమ్ కుమార్. బక్క ప్రభాకర్. మొయినాబాద్ మెథడ్ ఈస్ట్ జిల్లా యూత్ అధ్యక్షులు కాడిగళ్ళ ప్రణయ్ కుమార్. అడ్వైజర్ చేవెళ్ల ప్రభచారం. చిల్కూర్ మెథడిస్ట్ చర్చ్ పాస్టర్ రేవ .సామ్సన్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం

మరో ఉదయం/జవహర్ నగర్.

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పదహారవ డివిజన్, సి ఆర్ పి ఎఫ్ అరుంధతి నగర్ లో ఎమ్మార్పీఎస్ గ్రామ మాదిగ మహిళ సమాఖ్య కమిటీ నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో విద్యావంతులైన విద్యార్థులు మరియు యువకులతో కూడిన కమిటీలు నియమిస్తామని, నూతనతరం మాదిగ యువకులలో చైతన్యాన్ని నింపి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకునేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. అదేవిధంగా మహిళలను కూడా చైతన్యం చేసి వారికి కూడా సముచిత స్థానం కల్పించి మాదిగ మహిళా సమాఖ్య కమిటీ కూడా నియమించడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మల్లారపు పరమేష్ మాదిగ,ఉపాధ్యక్షులు మేదరి మనోజ్ కుమార్ మాదిగ, కాంపెల్లి ప్రశాంత్ మాదిగప్రధాన కార్యదర్శి కొంగర విక్రమ్ మాదిగజాయింట్ కార్యదర్శి కొర్లపాటి నవ్యరాజ్ మాదిగ,కోశాధికారి కొత్త పవన్ కళ్యాణ్ మాదిగ, ప్రచార కార్యదర్శులు బొద్దుల బ్యాండ్ రాజ్ మాదిగ, కాంపెల్లి భాను ప్రకాష్ మాదిగ,

సహాయ కార్యదర్శిలు జంగం ప్రవీణ్ మాదిగ, నల్లగండ్ల దేవరాజ్ మాదిగ, కార్యదర్శులు కొర్లపాటి ఉదయరాజు మాదిగ, కట్ట చందు మాదిగలను నియమించడం జరిగింది. మాదిగ మహిళా సమాఖ్య కమిటీ అధ్యక్షురాలు కనకాల భాగ్యలక్ష్మి మాదిగ,

ఉపాధ్యక్షురాలు రమాబాయి బావే మహారాష్ట్ర మాదిగ, ఎర్రోళ్ల శ్రీలత మాదిగ, ప్రధాన కార్యదర్శి నల్లగండ్ల కిష్టమ్మ మాదిగ, కోశాధికారి ఆయుర్వం కమల్ మాదిగ, జాయింట్ కార్యదర్శి మల్లారపు రాజేశ్వరి మాదిగ, ప్రచార కార్యదర్శులు బొట్టుకు ప్రమీల మాదిగ, పడిశాల ధనమ్మ మాదిగ

సహాయ కార్యదర్శిలు కమిడే మీనా మహారాష్టమాదిగ, కాంపెల్లి నర్మదా మాదిగ కార్యవర్గ సభ్యురాలుగా దొడ్ల రేవతి



మాదిగ,దబ్బెట మంజుల మాదిగలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కొత్త అజయ్ మాదిగ, కిష్టాపురం బాలరాజు మాదిగ, కోస్గి శివకేశవ్ మాదిగ, డోయ శ్రీనివాస్ మాదిగ, దుర్గాచలం రామాంజనేయులు మాల, తరకొండ తిరుపతి మాదిగ, కాటేదాన్ రాజు మాదిగ, మేతరి దయానంద్ మాదిగ, మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన నక్క ప్రభాకర్ గౌడ్

మరో ఉదయం/జవహర్ నగర్.

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జవహర్ నగర్ బస్ స్టాండ్ నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఉచిత బస్సు రవాణా ప్రయాణాన్ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క ప్రభాకర్ గౌడ్. జవహర్ నగర్ బస్ స్టాండ్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరభిక్షేపం చేసి ఉచిత బస్సు ప్రయాణాన్ని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇరువై ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాలుగవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు హైమా రాజు యాదవ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్ల శ్రీనివాస్, మాట్ల వినయ్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపికి ఆళ్ల రామకృష్ణారెడ్డి షాక్

## పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా

## హఠాత్ నిర్ణయంతో పార్టీలో కలకలం

## స్థానిక రాజకీయాలే కారణమంటున్న అనుచరులు

గుంటూరు,డిసెంబర్11 (మరో ఉదయం)

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వైసీపీకి షాక్ ఇచ్చారు. పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేయాల్సినంత అవసరం ఏమిటన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ అయింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగరి నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండో సారి ఆయన లోకేష్‌పై గెలిచారు. వైఎస్సార్‌సీపీ కీలక నేత, మంగళగిరి శాసన సభ్యుడు ఆళ్ల రామకృష్ణా రెడ్డి పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం కలకలం రేపుతోంది. రాజీనామా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. 2014 నుండి 2019 వరకు ఒకసారి, 2019 నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. నీతీనిజాయితీలతో ధర్మంగా శాసనసభ్యుడిగా పనిచేశానని, ఒక వైపు బాధగా ఉన్నప్పటికీ కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మొదటగా శాసన సభ్యుడిగా రాజీనామా చేశానని, స్పీకర్ ఫార్మాట్‌లో లేఖ ఇచ్చానని వెల్లడించారు. స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో స్పీకర్ ఓఎస్‌డీకి లేఖను అందించినట్లు చెప్పారు. తన రాజీనామాను ఆమోదించమని కోరానని తెలిపారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. ఆ రోజు నుంచి కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి కోసం పనిచేశానని.. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తెనపల్లి సీట్ ఆశించి భంగపడ్డానన్నారు. 2009లో పెదకూరపాడు సీట్‌ను కాంగ్రెస్ నుంచి ఆశించి భంగపడ్డానన్నారు. అయినా కూడా కాంగ్రెస్ కోసం పనిచేశానన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎమ్మెల్యే పదవికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లు తనకు రాజకీయంగా అవకాశం కల్పించినందుకు జగన్మోహన్ రెడ్డికి ఆళ్ల రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి సోదరుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి వైసీపీ అధినేత జగన్ కు అత్యంత సన్నిహితుల్లో ఒకరు. కోస్తా జిల్లాల బాధ్యతలన్నీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డినే చూసుకుంటారు. ఆయన రాజ్యసభ ఎంపీ కూడా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పటి నుంచి అనుబంధం ఉంది. ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఆయన కుటుంబసభ్యులు రాంకీ సంస్థ యజమానులు. ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి టీడీపీపై పోరాటం చేస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మంగళగిరి ఎమ్మెల్యేగా పలు రకాల పిటిషన్లు కోర్టుల్లో వేశారు. అమరావతిపై ఎన్జీటీలో పిటిషన్లు వేసిన వారికి సాయం అందించారు. టీడీపీ హయాంలో ఓ అధికారి ఏసీబీకి పట్టుబడిన సమయంలో .. ఆళ్ల రామకృష్ణారెడ్డి పేరు వెలుగులోకి వచ్చింది.ఆ అధికారి ఆస్తులకు ఆమె బినామీగా ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఆ కేసు విషయంలోనూ వివాదమయింది. అప్పటి డీజీపీపై ఆళ్ల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. అలాగే.. ప్రభుత్వం మారిన తర్వాత రాజధాని అసైన్డ్ భూములు, ఇన్నర్ రింగ్ రోడ్ అక్రమాలు అంటూ ఫిర్యాదులు చేశారు. వాటిపై కేసులు కూడా నమోదయ్యాయి. వైసీపీ హైకమాండ్ కు ఇంత సన్నిహితుడు అయిన ఆళ్ల ఇప్పుడు పార్టీకి కూడా రాజీనామా చేయడం సంచలనంగా మారింది. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆళ్లకు ఈ సారి టిక్కెట్ ఇచ్చేది లేదని సీఎం జగన్ చెప్పినట్లుగా ప్రచారం జరుగుతోంది. మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ కీలక నేతగా ఉన్న గంజి చిరంజీవిని ఇటీవల వైసీపీలో చేర్చుకున్నారు. ఆయనకే టిక్కెట్ ఖరారు చేస్తారని అంటున్నారు. ఈ క్రమంలో తనకు



మంగళగిరిలో కాకపోతే మరో చోట సీటు కేటాయిస్తారని అనుకున్నారు. కానీ ఈ సారి సీటు ఇచ్చేది లేదని స్పష్టత ఇవ్వడంతో అసంతృప్తితోనే రాజీనామా చేసినట్లుగా భావిస్తున్నారు. నిజానికి 2019 ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో లోకేష్ పై ఆళ్ల రామకృష్ణారెడ్డిని గెలిపిస్తే.. మంత్రిని చేస్తానని సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలో చెప్పారు. మంత్రి పదవి ఇస్తారేమోనని ఆళ్ల ఆశపడ్డారు.కానీ పదవి లేకపోగా అసలు టిక్కెట్ లేదని చెప్పడంతో మనస్తాపానికి గురయ్యారని అంటున్నారు.

# విద్యుత్‌శాఖలో రూ.85 వేల కోట్లు అప్పు









## తెలంగాణలో ప్రతిశాఖపైనా శ్వేతపత్రం

## రైతుబంధు సకాలంలో అందచేస్తాం

## వందరోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

సిద్దిపేట,డిసెంబర్11(మరో ఉదయం):

విద్యుత్‌శాఖలో రూ.85 వేల కోట్లు అప్పు ఉందని, తెలంగాణలో ఉన్న ప్రతి శాఖపై శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలన నచ్చక కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రిగా పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా సిద్ధిపేటకు వచ్చారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు పొన్నానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిసి బంధుపై సమీక్షించి ఆలోచన చేస్తామని, మూడు రాష్ట్రాల్లో గెలిచినా ఇప్పటికి బిజెపి సిఎంలను నియమించలేదని పొన్నం చురకలంటిం చారు. ఆర్‌టిసి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.అనేక బాధ్యతల ద్వారా ఎదిగానని.. ఎప్పటికీ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. మనముందు ఉన్న కర్తవ్యం పెద్దది అని.. గత పాలకుల తీరు నచ్చక కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేస్తున్నామని చెప్పారు. ఆచరణలో లోపాలను ప్రతి 15 రోజులకోసారి సమీక్షించుకుని ముందుకు వెళతామన్నారు. రోజు 45 లక్షల మందిని, 35 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ తిరుగుతుందని తెలిపారు. ఆర్టీసీని మరింత ప్రజలకు చేరువ చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం మన భాధ్యతగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. వంద రోజుల కాలంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పని చేస్తామన్నారు. సమస్య ఉంటే పార్టీ ఏదైనా తమ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. నియంతృత్వం తమ విధానం కాదన్నారు. గూగుల్ మ్యాప్‌లు నీళ్ళల్లోకి తీసుకు పోతున్నాయని.. గూగుల్‌కు లెటర్ రాయాలని కలెక్టర్‌కు ఆదేశించానన్నారు. గౌరవెల్లి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయమని చెప్పానన్నారు. బీసీ బందులో అవకతవకలపై సమీక్ష జరుపతామన్నారు. విద్యుత్ శాఖకు మాత్రమే 85 వేల కోట్ల అప్పు ఉందని తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఎప్పుడూ డిసెంబర్ చివరి వారంలో ఇచ్చిందని.. ఖచ్చితంగా రైతులకు రైతుబందు ఇస్తామన్నారు. ప్రతి శాఖకు సంబంధించి వైట్ పేపర్ రిలీజ్ చేస్తామన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, సంస్థ మనుగడ కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ శ్రేణులు, పోటీ చేసిన అభ్యర్థుల ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు జరుగుతాయని.. వర్గాలకు, విభేదాలకు తావివ్వద్దని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ఎన్నికల కమిషన్ కు భీమ్ భరత్ ఫిర్యాదు

చేవెళ్ల డిసెంబర్ 11(మరో ఉదయం)

చేవెళ్ల ఎన్నికల్లో జరిగిన అక్రమాల పై ఎన్నికల కమిషన్ కు సాక్ష్యా దారాలతో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్!ఇటీవల చేవెళ్ల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై అన్ని సాక్ష్యాధారాలతో రాష్ట్ర ఎన్నికల ముఖ్యాధికారి వికాస్ రాజ్ ని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ కలిసి ఇటీవల ఎన్నికల్లో జరిగిన అక్రమాలను వివరించా రు. అందుకు సానుకూలంగా స్పందించిన వికాస్ రాజ్ గారు తక్షణ విచారణకు ఆదేశించి అందుకు బాధ్యులైన వారిని కూడా విచారి స్తానని హామీ ఇచ్చారు.



## మహాసభల ఏర్పాట్లు పరిశీలించిన రెడ్ ఫ్లాగ్

## జాతీయ కార్యదర్శి యంయస్ జయకుమార్

గాంధీనగర్ డిసెంబర్ 11(మరో ఉదయం)

స్థానిక పూర్ణనందంపేట ఎస్ కె చాంద్ హాల్లో జరుగనున్న రెడ్ ఫ్లాగ్ 10వ మహాసభల ఏర్పాట్లను కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యంయస్ జయకుమార్ సోమవారం పరిశీలించారు. మహాసభల నిర్వహణ కోసం ఏపి కమిటీకి తగు సూచనలు సలహాలు అందించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు విరివిరిగా పంపిణీ చేయాలని సూచించారు. దేశంలోని 12 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు సుదమల్ల భాస్కర్, బోలినేని జయప్రకాష్, కాగిత వెంకటేష్, మేడక చోనాష్, బుజెందర్ మాన్యపు, బడుగు జయరాం, తూర్పాటి సారయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



# ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనుక ఎన కలిసిన పోలీస్ అధికారులు

ఇల్లందు మరో ఉదయం ప్రతినిధి :

టేకులపల్లి మండలం కొయ్యగూడెం గ్రామంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాసంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఇల్లందు డిఎస్పి రమణమూర్తి సీఐ కరుణాకర్ టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి ఎస్సై రమణారెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి పూల మొక్కలు అందజేశారు



# నన్ను చంపేందుకు మాజీ ఎమ్మెల్యే కుట్ర

## బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ఆరోపణలు

నిజామాబాద్,డిసెంబర్11(మరో ఉదయం):

ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. విదేశాల నుంచి కూడా చంపుతామని బెదిరింపు కాల్స్ వస్తున్నాయన్నారు. అక్రమ క్వారీలు, అక్రమ మొరం తవ్వకాలపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో సహజ సిద్ధమైన వనరులను కాపాడుతానని ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఎంపి ధీరజ్ సాహూ కేసు

## 350కోట్లకు పైగా పట్టుబడ్డ నగదు

## ఎస్‌బిఐలో జమ చేయనున్న అధికారులు

న్యూఢిల్లీ,డిసెంబర్11(మరో ఉదయం):

కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ , ఆయన బంధువులకు చెందిన మద్యం వ్యాపార సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు గత కొన్ని రోజులుగా దాడులు నిర్వహిస్తున్న క్రమంలో ఈ దాడుల్లో లెక్కల్లో చూపని కట్టలు కట్టలు నగదు బయటపడుతోంది. ఇప్పటి వరకూ సుమారు రూ.350 కోట్లకు పైనే స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మొత్తం పట్టుబడ్డ నగదు 351 కోట్ల రూపాయలని అధికారులు ప్రకటించారు. ఐటీయే కాదు, ఏ ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఏకదాడిలో ఇంత పెద్దమొత్తంలో అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకోవడం దేశంలో ఇదే ప్రథమమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా సంస్థల్లో దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరోవైపు పట్టుబడిన మొత్తం ధనాన్ని అధికారులు ఒకే బ్యాంక్‌లో డిపాజిట్ చేయనున్నారు. దాడుల్లో ఇప్పటి వరకూ పట్టుబడిన ఈ మొత్తం సొమ్మును బలంగీర్‌లోని ఎస్‌బీఐ ప్రధాన శాఖలో డిపాజిట్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ భగత్ బెహరా మాట్లాడుతూ.. తమకు మొత్తం 176 బ్యాగులు అందినట్లు చెప్పారు. ఇప్పటివరకూ 140 బ్యాగుల్లోని మొత్తాన్ని లెక్కించినట్టు చెప్పారు. మిగిలిన బ్యాగుల్లోని నగదును నేడు లెక్కించనున్నట్లు వివరించారు. మొత్తం మూడు బ్యాంకులకు సంబంధించిన అధికారులు ఈ కౌంటింగ్ పక్రియలో పాల్గొంటున్నారని చెప్పారు. సుమారు 40 లెక్కింపు యంత్రాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. అందులో 25 మెషీన్లను వినియోగిస్తున్నామని.. మరో 15 బ్యాకప్‌గా ఉంచినట్టు ఆయన వివరించారు. గతంలో 2019లో కాన్పూర్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపార సంస్థపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు దాడి చేసి 257 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు దేశంలో అదే పెద్ద మొత్తం. అలాగే తమిళనాడులో ఒక నిర్మాణ సంస్థపై ఐటీ అధికారులు 2018లో దాడి చేసి రూ.153 కోట్లను పట్టుకున్నారు. ఈ రికార్డులన్నీ ఒడిశా ఐటీ దాడితో తుడిచిపెట్టుకుపోయాయి.కాగా ఈ నెల 6న ప్రారంభమైన ఐటీ దాడులు ప్రధానంగా బల్దేయో సాహు ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ (బీడీపీఎల్)పై కొనసాగాయి. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూకు చెందిన రాంచి, ఇతర ప్రదేశాల్లోని సంస్థలపై కూడా దాడులు జరిగాయి. అయితే వాటి నుంచి ఎంత నగదు, ఏంఏం పత్రాలు స్వాధీనం చేసుకున్నారన్న వివరాలను మాత్రం ఐటీ అధికారులు ఇంకా

# మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్

## బిజెపి అధిష్టానం సంచలన నిర్ణయం

## శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పక్కన పెట్టిన పార్టీ

న్యూఢిల్లీ,డిసెంబర్11(మరో ఉదయం):

బిజెపి అధిష్టానం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంపికలో బీజేపీ హైకమాండ్ సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం రేసులో ఉన్న సీనియర్ నాయకులు అందరినీ పక్కన పెట్టి.. అసలు రేసులోనే లేని మోహన్‌యాదవ్‌కు సీఎం పదవి కట్టబెట్టింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై తమ నాయకుడిగా మోహన్ యాదవ్‌ను ఎన్నుకున్నది. దాంతో గత 8 రోజుల మధ్యప్రదేశ్ సీఎం ఎంపికపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. కాగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంపిక కోసం అంతకుముందు బీజేపీ హైకమాండ్ హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, తెలంగాణకు చెందిన బీజేపీ జాతీయ నాయకుడు డాక్టర్ కే లక్ష్మణ్, ఆశా లక్రాలతో కేంద్ర పరిశీలకులుగా నియమించింది. ఈ పరిశీల సమక్షంలోనే కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు తమ నాయకుడిగా మోహన్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక ఉప ముఖ్యమంత్రులుగా జగదీష్ దేవ్డా, రాజేశ్ శుక్లాలు ఎన్నికయ్యారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా నరేంద్రసింగ్ తోమర్‌ను ఎంపిక చేశారు. మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఉజ్జయిని సౌత్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనకు గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్నది.ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు పనిచేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను బిజెపి పక్కన పెట్టింది. ఛత్తీస్‌ఘడ్‌లో కూడ ఆరమణ్ సింగ్‌ను పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.

# యధావిధిగా రైతుబంధు

హైదరాబాద్,డిసెంబర్11(మరో ఉదయం):

గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం ఎంతో ఉపయోగ పడే కార్యక్రమాలు సమర్ధవంతముగా ప్రజలందరికి చేరువయ్యేలాగా అధికారుల అనుభవాన్ని ఉపయోగించి, బాగా కష్టపడి పనిచేయాలని, మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ, పౌరులకు గ్రామాల్లోనే వివిధ రకాల సేవలను ఈ-పంచాయతీ ద్వారా అందించడం, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు నిర్వహించే వివిధ రకాల కార్యక్రమల గురించి అడిగి తెలుసుకున్నారు. సెర్ప్ మహిళా సంఘాలు, సెర్ప్ బ్యాంక్ లింకేజ్, వికలాంగుల సదరం సర్టిఫికేట్ జారీ, అన్ని రకాల పెన్షన్ లు, మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘాల కార్యక్రమాలు, స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాల పారదర్శకమైన పద్ధతిలో ఋణాల మంజూరీ వంటివి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే వివిధ రకాల రోడ్లు వేయు కార్యక్రమాల గురించి వివరంగా తెలీసుకున్నారు. అదేవిధముగా శాఖ ద్వారా జరిగే కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల పనితీరును ప్రశంసించారు.

MON - M U_SAT - M U.qxd 12-12-2023 01:15 AM Page 4






# పిండం సినిమాకు సర్టిఫికెట్

ఒకరికి ఒకరు ఫేమ్ శ్రీరామ్ నటిస్తున్న తాజా చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. కుశీ రవి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సాయికిరణ్ దైదా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక సాయికిరణ్‌కు ఇదే మొదటి మూవీ. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్, ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ మూవీకి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ సినిమాను గర్భిణీ స్త్రీలు చూడవద్దని సెన్సార్ బోర్డు హెచ్చరిక జారీచేసినట్లు తెలిపింది.




# నాసామి రంగా నుంచి పాట విడుదల

సంక్రాంతికి 'నా సామిరంగా' చిత్రంతో సందడి చేయబోతున్నారు నాగార్జున. విజయ్ బిన్నీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆషికా రంగనాథ్ కథానాయిక. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆదివారం 'నా సామిరంగ' నుంచి 'ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే... రమణి ముద్దుల గుమ్మ నందనా' అంటూ సాగే తొలి గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. చంద్రబోస్ సాహిత్యానికి ఎంఎం కీరవాణి స్వరాలు సమకూర్చారు. రామ్ మిరియాల ఆలపించారు. ప్రసన్నకుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, మాటలు అందిస్తున్నారు.



# తుది దశకు గుంటూరు కారం షూటింగ్

త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 25లోపు మొత్తం పూర్తవుతుందని యూనిట్ సభ్యుల టాక్. కేరళకి వెళ్లి తీయాల్సిన పాటని హైదరాబాదులో తీసేసారు అని తెలిసింది. కేరళలో వరదలు, లైటింగ్ కూడా అనుకున్నవిధంగా లేకపోవటంతో ఆ పాటని హైదరాబాదులో పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇది మాంటేజ్ పాట అని, ఇది ఇక్కడ హైదరాబాదులో పూర్తి చేసారని తెలిసింది. ఇక మిగతా పాటలని కూడా హైదరాబాదులోనే తీయనున్నట్టుగా కూడా తెలిసింది. ఒకటి శ్రీలీల, మహేష్ బాబు ల మీద ఉంటుందని, ఈ పాట కోసం ఒక ప్రత్యేక సెట్ కూడా తయారయిందని తెలిసింది. ఈ సినిమాలో మహేష్ బాబు పాత్ర పేరు రమణ అని కూడా ఒక చిన్న లీక్ బయటకి వచ్చింది. అలాగే ఇంకో మాస్ పాట కూడా ఉండబోతోందని, ఇది కూడా హైదరాబాదులో తీస్తారు అని తెలిసింది. ఇక మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా వుంటాయని అంటున్నారు. వాళ్ళిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ చాలా ఇంటెన్సిటీ తో వుంటాయని తెలుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాకి డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు అని కూడా తెలుస్తోంది. అన్నీ ఈ నెల 25లోగా పూర్తి చేసెయ్యాలన్న దృఢ సంకల్పంతో మొత్తం యూనిట్ వున్నారని తెలుస్తోంది. జనవరి 5 నుండి ప్రచారాలు కూడా మొదలుపెడతారని తెలుస్తోంది. ఈ సినిమా హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది.





# హాయ్ నాన్న మనసుకు హత్తుకునేలా ఉంది నానికి అభినందనలు తెలిపిన పుష్ప

నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. మధురమైన చిత్రమని, మనసుకు హత్తుకుందని ఆయన కొనియాడారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాన్ని ఆయన వీక్షించారు. ఈ మేరకు చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ సినిమాకు రివ్యూ ఇచ్చారు. 'సోదరుడు నాని నటన అద్భుతం. ఆక్షణీయమైన స్క్రిప్టు వెలుగులోకి తెచ్చినందుకు టీమ్ మీద మరింత రెస్పెక్ట్ పెరిగింది. మృణాల్ నటన మనసుకు హత్తుకుంది. ఆ పాత్ర ఆమెకు లాగే బ్యూటిఫుల్‌గా ఉంది. మై డార్లింగ బేబీ కియారా.. నీ క్యూట్‌నెస్‌తో మనసుల్ని కరిగించేశావు. ఇక చాలు స్కూల్‌కి వెళ్లిపో. మిగిలిన ఆర్టిస్టులు కూడా ఎక్కడా పేరు పెట్టడానికి లేకుండా తమ ప్రతిభను చూపించారు. సాంకేతిక నిపుణుల అద్భుతమైన పని తెరపై కనిపిస్తోంది. ముఖ్యంగా కెమెరామెన సాను జాన వర్గీస్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ గొప్ప టెక్నీషియన్స అని నిరూపించుకున్నారు. ఇక దర్శకుడు శౌర్యువ్ తొలి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకున్నారు. ఎన్నో హృదయాలను హత్తుకునేలా, కంట తడి పెట్టేలా సన్నివేశాలను క్రియేట్ చేశారు. సీన్స్ ప్రజంటేషన్ చాలా బావుంది. ప్రతి సన్నివేశాన్ని చాలా మెచూర్డ్‌గా చిత్రీకరించారు, అద్భుతమైన స్క్రిప్టు ఎంకరేజ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాతలకు అభినందనలు. 'హాయ్ నాన్న' చిత్రం తండ్రులనే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడి హృదయాన్ని హత్తుకుంటుంది' అని అల్లు అర్జున్ ట్వీట్‌లో పేర్కొన్నారు. బన్నీ చేసిన ట్వీట్‌కు నాని స్పందించారు. 'అర్హా తండ్రి ఆమోదించారు. మంచి సినిమా కోసం మీరు ఎప్పుడూ నిలబడతారు. థ్యాంక్యూ సో మచ్ బన్నీ' అని ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు నాని.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com